# ప్రమాదంలో రాజ్యాంగం.. పరిరక్షణ అందరి బాధ్యత

## టీ.ఎ.వై.ఎస్ జగిత్యాల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల సురేష్

వెల్గటూర్, జనవరి 25 (ప్రజాపాలన) : భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనితెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల్ డివిజనల్ ప్రధాన కార్యదర్శి కొప్పుల సురేష్ సోమవారం రోజు ఒక ప్రకటనలో అన్నారు.రిజర్వేషన్ల శాతం పెంచాల్సింది పోయి రిజర్వేషన్లు ఎత్తి వేయడం జరుగుతోందని ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టే బాధ్యత ప్రతి దళిత బిడ్డలకు ఉందని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ ఎస్సీలకు,ఎస్టీలకు, బీసీలకు జనాభా ప్రాతిపదికన పెంచాల్సిన రిజర్వేషన్లను పెంచకుండా అందరికి అన్యాయం చేస్తుందని ఇట్టి కుట్రను తిప్పికొట్టి విధంగా దళితులందరూ ఒకే తాటి పై తీసుకొన్నున్నామని ఇందులో భాగంగానే ఫిబ్రవరి నెలలో జగిత్యాల్ జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న దళిత సోదరులను చైతన్యం చేయడానికి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్కల్ల గంగారాం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చిర్ర గంగాధర్, దళిత కో కన్వీనర్ ముఖ్య పెల్లి బాబు, రాజ్యాంగ పరిరక్షణ ఫోర్స్ చుంచు మల్లేశం, ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ ఆరెల్లిమహేష్, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షులు బోయిన సతీష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి వడిదం వెంకటేష్, దళిత సీనియర్ నాయకులు లకుమల్ల నారాయణ తదితరులతో ప్రత్యేకంగా రాజ్యాంగ పరిరక్షణ సదస్సు విజయవంతం చేయడానికి అందరి దళితులను కలుపుకొనె విధంగా ప్రయత్నం చేస్తున్నట్లుచేసి ఒక ప్రకటనలో తెలిపారు. పరిరక్షణ సదస్సు విజయవంతం చేసే విధంగా కృషి జరుగుతుందని ఆయన ఆయన పేర్కొన్నారు.



## నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం



జగిత్యాల, జనవరి 25 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వచ్చిన సందర్భంగా వారికి జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పూలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాలుగొన్నారు.

## ఫిబ్రవరి 8వ లోగా నూతన బార్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జె.రవికుమార్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జనవరి 25, ప్రజాపాలన : జిల్లాలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలలో నూతన బార్ల ఏర్పాటు చేసుకునేందుకు గాను ఈ నెల 8వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జె.రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల దరఖాస్తుదారులు ఒక లక్ష రూపాయలు దరఖాస్తు రుసుము (తిరిగి ఇవ్వబడదు) చలానా ద్వారా చెల్లించి ఫారం-1ఎ ద్వారా తమ దరఖాస్తుకు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేసి జిల్లా మద్యనిషేధ, ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో కాని, మధ్యనిషేద, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ కార్యాలయం, ఆదిలాబాద్ యందు కాని, రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయం, హైదరాబాద్ యందు కాని సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన నూతన లైసెన్స్ దారులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 2 నూతన బార్లను సంవత్సరానికి 42 లక్షల రూపాయలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 1 బార్ కు 30 లక్షల రూపాయలు, లక్సెట్టిపేటలో 1 బార్ కు 30 లక్షల రూపాయలు, క్యాతల్లి మున్సిపల్ పరిధిలో 2 బార్లకు 30 లక్షల రూపాయలు, నస్పూర్ మున్సిపల్ పరిధిలో 4 బార్లకు 42 లక్షల రూపాయలు బార్ ఎక్సైజ్ టాక్స్ చెల్లించవలసి ఉంటుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు నద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇంటికైనా మట్టి కైనా మనోడే ఉండాలి:ఎర్రబెల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క జాతీయ ప్రాజెక్టు అయినా కేంద్రం ఇచ్చిందా? బిజెపికి ఓటు వేస్తేమన చెవుల్లో పువ్వే. అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మంత్రి, వరంగల్ తూర్పు నియోజకవర్గం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం కేంద్రాలలో పట్టభద్రుల తో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ల లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యత, టిఆర్ఎస్ పార్టీ అవసరం, కేంద్రం, బిజెపి వైఖరి, అభివృద్ధి - సంక్షేమా లను పట్టభద్రులకు వివరించారు. పట్టభద్రులు అంటే చదువుకున్న ఓటర్లని, విచక్షణతో వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. మంచి చెడులను ఎంచి చూడాలి.పార్టీలు, రాజకీయాలు, ప్రభుత్వాలు, అవి చేసే అభివృద్ధి, సంక్షేమా లను చూడాలి. ఆ తర్వాత నిర్ణయించుకోవాలి అని మంత్రి పట్టభద్రులకు చెప్పారు. 14 ఏళ్లు తెలంగాణ కోసం కొట్లాడి, చావు నోట్లో తల పెట్టి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ కి, మన రాష్ట్రం - మన ప్రజల పట్ల ఉండే ఆర్తి వేరే పార్టీలు, ప్రభుత్వాలకు ఉంటుందా అని ప్రశ్నించారు. మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం, బిజెపి పార్టీ ఒక కొత్త పథకం అయినా ఇచ్చిందా? అమలవుతున్న, అభినందిస్తున్న మన పథకాలకు నయాపైసా వచ్చిందా అని అడిగారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వమంటే డబ్బాలు కడి గే ప్రాజెక్ట్ ఇచ్చారు. ఒక జాతీయ ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు.

## ఎన్ఓసీ జారీ చేసిన ఢిల్లీ పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

రెండు నెలలకు పైగా ఢిల్లీ సరిహద్దుల్లో సాగుతున్న రైతుల ఆందోళనలు ట్రాక్టర్ ర్యాలీతో మరింత ఉధృతంగా మారతాయన్న అనుమానాన్ని వ్యక్తం చేసిన ఢిల్లీ, హర్యాణా పోలీసులు.. మొదట్లో ఈ ర్యాలీకి ససేమిరా అన్నారు. రైతుల ట్రాక్టర్లలో డీజిల్ పోయొద్దని పెట్రోల్ బంకులకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శాంతియుతంగా చేయాలనుకున్న ట్రాక్టర్ ర్యాలీకి అనుమతి రావడంపై రైతు సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు సంఘాలు ముందే అనుకున్న విధంగా సింఘు, టిక్రీ, ఘాజీపూర్ బోర్డర్ల నుండి రేపు ర్యాలీగా వెళ్లేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. రైతు ర్యాలీ సందర్భంగా ఢిల్లీ నగరవాసులు ఆయా రూట్లలో ప్రయాణించరాదని ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, రైతులు చేపట్టబోయే ఈ ట్రాక్టర్ ర్యాలీ మొత్తం 170 కిలోమీటర్ల పరిధిలో సాగుతుందని, అందులో 100 కిలోమీటర్ల మేర ఢిల్లీ భూభాగం ఉంటుందని ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు.

# జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో ప్రతిభ పలువురు అభినందనలు



వెల్గటూర్, జనవరి 25(ప్రజాపాలన) వెల్గటూర్ మండలం లోని ఎండపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చారు ఈనెల 24న మెట్ పల్లీ మండలం లోని వెంపేట గ్రామంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడవ జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో ఎండపల్లి విద్యార్థులు ప్రతిభ కనబర్చారు మెన్ విభాగంలో 10 కిలోమీటర్ల లో కాల్వ శ్రీకాంత్ మొదటిస్థానం కంకణాల కిరణ్ ద్వితీయ స్థానం సాధించి బహుమతులు సర్టిఫికెట్లు పొందారు అదేవిధంగా అండర్ 20 విభాగంలో 8 కిలోమీటర్ల చీకటి నవీన్ కుమార్ ద్వితీయ బహుమతి సాధించాడు కాల్వ గణేష్ తృతీయ బహుమతి సాధించి సర్టిఫికెట్ పొందారు బాలికల విభాగంలో 6 కిలోమీటర్ల అండర్ 20 సబ్బు మానుష ప్రథమ స్థానం సాధించిన, కాల్వ గంగ ద్వితీయ స్థానం సాధించి బహుమతి సర్టిఫికెట్లు పొందారు. అండర్ 18 బాలికల 4 కిలోమీటర్ల విభాగంలో సబ్బ వసంత మొదటి స్థానం, బొడ్డు తేజస్విని ద్వితీయ స్థానం, చీకటి శివాని తృతీయ స్థానం సాధించి బహుమతులు పొందారు, అండర్ 16 బాలుర2 కిలోమీటర్ల విభాగంలో మద్దుల విష్ణువర్ధన్ ద్వితీయ స్థానం సాధించి సర్టిఫికెట్లు పొందారు. విజయం సాధించి న క్రీడాకారులకు అభినందనలు తెలియజేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎలెటి కృష్ణారెడ్డి, ఎం.పీ.టీ.సీ.ఎం.డి బషీర్, సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, జగిత్యాల అసోసియేషన్ కార్యదర్శి ముత్తయ్య రెడ్డి అదేవిధంగా సీనియర్ క్రీడాకారులు మారపెల్లి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోచ్ బైక ని కొమురయ్య, ఉప సర్పంచ్ మైలారం సతీష్, ఇబ్రహీం రవీందర్ రెడ్డి, క్రీడాకారులను అభినందించిన వారిలో ఉన్నారు.

# అయోధ్యలోని శ్రీరామ మందిర నిర్మాణనికీ నిధి సమర్పణ - భగవత్ బంధవులు



గొల్లపల్లి,జనవరి25( ప్రజాపాలన): దేశంలోని కోట్లాది హిందువు ల ఆరాధ్య దైవమైన శ్రీరాముని దేవాలయం,అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మించ బడుతుంది.?ఇట్టి మందిర నిర్మాణానికి నిధులసేకరణలో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరినీ బాగస్వామ్యం చెయ్యడానికి శ్రీరామ భక్తులు దేశవ్యప్తంగా గడప గడపకు రావడం ఇట్టి సమయంలో భారతీయులు తమ సామర్థ్యం మేరకు నిధిని సమర్పించు కొని ?భవ్యా రామ మందిర నిర్మాణం లో బాగం చెయ్యడం కొరకు ఈరోజు గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో, రాఘవపట్నం గ్రామంలోని శ్రీ గుండు హనుమాన్ దేవాలయంలో పూజా కార్యక్రమం చేసుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామ శాఖఅధ్యక్షులురాఘవరెడ్డి,ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్(ముంబాయి), సింగిరెడ్డి మోహన్,శ్రీపతుల గంగారాం, ప్రచారం, నిధి డాక్యుమెంటరీశాఖ నాగులవల్లి వైపాల్, రెడ్డి,అనుసూరిచరణ్, బుర్ర ఆంజనేయులు ,సాయవేని వేణు మరియు,కాసాని గంగాధర్ ,సింగిరెడ్డి లక్ష్మారెడ్డి,సంజీవరెడ్డి, రామదాసు, సింగిరెడ్డి కృష్ణారెడ్డి,అంకం మహేష్, రాజ్కుమార్ ,రాజశేఖర్ ,జీవన్ లక్ష్మణ్ ,అంజి ,మహేష్,శ్రీను,జలవతి రెడ్డి,నవీన్,గంగాధర్ ,అభిషేక్,మరియు గ్రామ హిందూ బంధువులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరుకు ఓటే ఒక వజ్రాయుదం - తహాశీల్దార్ వుయ్యాల రమేష్




మల్లాపూర్, జనవరి 25 ( ప్రజాపాలన ): భారత పౌరులంతా కుల, మతాలకతీతంగా ఓటు హక్కును స్వేచ్ఛగా, స్వతంత్రంగా వినియోగించుకునేలా చూసేందుకు దేశంలో 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పాటైంది. అప్పటి నుంచి ఓటరు దినోత్సవాలను నిర్వహిస్తున్నప్పటికీ 2011 నుంచి మాత్రం ప్రతి జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం లో ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు అవగాహన కలిగించే విధంగా తెలియపరచి కార్యాలయ ఆవరణలో కార్యయల సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలకు తహశీల్దార్ వుయ్యాల రమేష్ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ దేశ సమగ్రత, అభివృద్ధికి పాలకులను ఎన్నుకోవడంలో ఓటు హక్కు కీలకమైనది. వార్డు సభ్యుడి నుంచి రాష్ట్రపతి వరకు ఓటు ద్వారానే ఎన్నిక జరుగుతుంది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఎన్నికలో 20 నుంచి 30 శాతం మంది పౌరులు వినియోగించుకోవడం లేదని, అది మానుకోవాలని సూచిస్తూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు అనేది ఒక వజ్రాయుధం అని వివరించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత ఓటరు నమోదు చేసుకోవాలి

### మండల తహసిల్దార్ ఎం. రాజేందర్



వెల్గటూర్, జనవరి 25 (ప్రజాపాలన) : 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి మీ గ్రామంలోని బి.ఎల్.ఓ దగ్గర తగిన పత్రాలు ఇచ్చి ఓటర్ నమోదు చేసుకోవాలని ఇది అందరి బాధ్యత అని మండల తాసిల్దార్ ఎం. రాజేందర్ ఓటర్ దినోత్సవం సందర్భంగా యువతను ఆయన కోరారు. మండలంలో 53 బిఎల్.ఓ కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాల వద్ద అంగన్వాడి ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.వెల్గటూర్ మండల జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొనిఆయనమాట్లాడుతూ అన్నారు. మండల విద్యాధికారి భత్తూల భూమయ్య మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడంలో కుల,మత, జాతి,ప్రాంతీయ,వర్గ, భాష, ఎటువంటి విభేదాలు లేకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన కోరారు. అనంతరం యువకులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అబు బాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వామి, విద్యార్థులు యువకులుతదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు సంఘటితం కావాలి

### మున్నూరు కాపు నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రీధర్ పటేల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 25 ( ప్రజాపాలన ) : వికారాబాద్ నియోజకవర్గంలోని మున్నూరు కాపులను సంఘటితం కావల్సిన ఆవశ్యకత ఉందని మున్నూరు కాపు నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రీధర్ పటేల్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేస్తామని వివరించారు. రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు కరణం వెంకటయ్య పటేల్ అనుమతితో రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. మండల కోఆర్డినేటర్లను నియామకం చేసి వారి ద్వారా గ్రామాకామిటీలను ఉన్న వాటిని గుర్తించి లేని దగ్గర కమిటలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండల కమిటీలను ఏర్పాటు చేసే వరకు పదవిలో కొనసాగుతానని చెప్పారు.

## 26వ తారీఖున అఖిలపక్ష బైక్ ర్యాలీ



పాలేరు నేలకొండపల్లి జనవరి 25 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఢిల్లీలో లక్షలాది ట్రాక్టర్లతో రైతులు నిర్వహిస్తున్న ర్యాలీకి మద్దతుగా నేలకొండపల్లిలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జనవరి 26 వ తేదీన ఉదయం 10 గంటలకు నేలకొండపల్లి పాత బస్టాండ్ సెంటర్ నుండి పి ఎస్ ఆర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.కనుక అఖిలపక్ష పార్టీల కార్యకర్తలు బైకులతో హాజరై ర్యాలీని జయప్రదం చేయాలని కోరడం జరుగుతుంది.నేలకొండపల్లిలో సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ సెక్రెటరీ వివో వై పుల్లయ్య సిపిఎం పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జీరిపోతుల అంజని నీ, ఇప్ప పాలేరు ఏరియా కమిటీ సెక్రెటరీ %జూ%.రామదాసు, సిపిఎం నాయకులు కే.వి రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి సబితా రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....మహేశ్వరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. తుక్కుగూడ మున్సిపాలిటీ దేవేందర్ నగర్ కాలనీ నుండి మామిడిపల్లి వరకు శ్రీశైలం హైవే లింక్ రోడ్డుగా ఉన్న బీటీ రోడ్డు 2.5 కిలోమీటర్ల, మామిడిపల్లి లోని రంగనాయకుల కాలనీ లో కొత్తగా ఏర్పాటు చేసిన బీట్ రోడ్డు ను అభివృద్ధి చెయ్యడం జరిగింది.. సబితమ్మ గారి ఆదేశాల మేరకు తెలంగాణ ఐఐసీ మేరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి సబితమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, వైస్ చైర్మన్ భవానీ వెంకట్రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాతరెడ్డి, కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్కుమార్, తుక్కుగూడ, బడంగ్పేట్ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# కోటమర్పల్లి యువత నేతాజీ స్పూర్తితో ముందుకు సాగటం అభినందనీయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 25 ( ప్రజాపాలన ) : చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. యువత సామాజిక సేవ, స్పృహ కలిగి ఉండాలని హితవు పలికారు. సోమవారం జిల్లా పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన కోటమర్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బి.విజయలక్ష్మి రాచన్న ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ 124వ జయంతి వేడుకలు, రక్తదానం, క్రికెట్ విజేతలకు బహుమతి ప్రదానం చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేతాజీ యువజన సంఘం యువ నేతలు, ప్రజాప్రతినిధులు ప్రజలు విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లకు ఘన స్వాగతం పలికారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 124 జయంతి వేడుకల సందర్భంగా కోటమర్పల్లి గ్రామంలో విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ రంజిత్ రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జననమె తప్ప మరణం లేని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కోటమర్పల్లి గ్రామస్థులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. దేశం కోసం పని చేసిన సైనికులను సన్మానించడం గొప్ప విషయమని ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్యము కోసం నాడు పోరాటం చేసిన వీరుల వలనే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చగలుగుతున్నామని గుర్తు చేశారు. కోటమర్పల్లి నుండి చిట్టెంపల్లి తాండ వరకు రోడ్డు గురించి మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ సిరిపురం రఘుపతి రెడ్డి మంత్రి కాళ్ళపై పడి వేడుకోవడం అందరి హృదయాలను కదిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతం నుండి ఇప్పటి వరకు రోడ్డు సమస్య పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. మార్చ్ మాసంలో బడ్జెట్ సమావేశాలు జరిగేటప్పుడు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, చేవెళ్ళ ఎంపి రంజిత్ రెడ్డి లతో కలిసి సిఎం కేసిఆర్ తో మాట్లాడి కోటమర్పల్లి రోడ్డు సమస్యను తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల శాశ్వత పరిష్కారానికి బడ్జెట్ తరువాత నిధులు మంజూరు చేస్తామని విశ్వాసం కలిగించారు. పుట్టిన గ్రామానికి ఏదో చేయాలనే తపనతో కోటమర్పల్లి గ్రామస్థులు సీసీ కెమెరా లు, సిమెంట్ బెంచ్ లు, ఎల్ఈడి వీధి దీపాలు, పలువురు గ్రామాభివృద్ధికి విరాళాలు అందించిన వారందరూ స్ఫూర్తి దాతలుగా నిలుస్తారని అన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు, ఇండ్లు, రేషన్ కార్డులను అందిస్తామని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. 60 వేల సైనికులను తయారు చేసుకొని ఆ సైన్యానికి నాయకత్వం వహించిందున అతన్ని నేతాజీ అని పిలుస్తున్నామని వివరించారు. మీ రక్తాన్ని నాకు ఇస్తే, నేను మీకు స్వాతంత్ర్యం తెచ్చిపెడతానని సుభాష్ చంద్రబోస్ చెప్పాడని గుర్తు చేశారు. రక్తం యొక్క ప్రాధాన్యత ప్రమాదాలు జరిగినప్పుడు, రక్తం అవసరం ఉన్నప్పుడు రక్తం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. రక్తం దానం చేయండి మనిషి ప్రాణం కాపాడండి అని హితవు పలికారు. ఆటలు ఆడడం వలన శారీరక దృఢత్వమే కాకుండా మేదస్సు కూడా వృద్ధి చెందుతుందని చెప్పారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు బట్టు లలితా రమేష్, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మర్పల్లి ఏఎంసి చైర్మన్ మల్లేశం, మాజీ పిఏసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ ప్రభాకర్ గుప్తా, రైతు బంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్, మోమిన్‌పేట్ ఎంపిపి అధ్యక్షురాలు వసంతవెంకట్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, శోభా రామేశ్వర్, రఘుపతిరెడ్డి, అనంత్ రెడ్డి, జైహింద్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్లకు శుభాభినందనాలు



బాలాపూర్ : ప్రజాపాలన : ఏడాది కాలం దిగ్విజయం గా పూర్తి చేసుకున్న కార్పొరేటర్ల సోదర, సోదరీమణులు , అదేవిధంగా కౌన్సిలర్లకు మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.... అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసే మీ నిబద్ధత కార్యదీక్షతకు , గెలవడం కోసం ఎన్నో విధాలుగా నూనె పోసి...., ఎర్ర వేసినా ...... తలోగ్గని మీ నిజాయితీ పార్టీ పట్ల మీ అచెంచాల విశ్వాసం వేల కట్టలే నీది మీరు భవిష్యత్తులో బాగుండాలని మీరందరూ మనం ప్రజలకు సేవ చేసే భాగ్యం మీకు భగవంతుడు కోరుకున్నారు అందెల

## బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



మంచిర్యాల జిల్లాప్రతినిధి/,బెల్లంపల్లి,జనవరి25 ప్రజాపాలన :తెలంగాణా రాష్ట్రంలో అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి లబ్ది చేరేవిధంగా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదించినందుకు బెల్లంపల్లి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. సందర్భంగా పురోహితులు హరీష్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. బ్రాహ్మణ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీరాంభట్ల హరీష్ శర్మ , కార్యదర్శి దత్తాత్రేయ శర్మ , కోశాధికారి దామోదర్, కుటుంబరావు ,మహదేవ్ శర్మ,జక్కి రాజన్న,అనిల్ మిశ్రా,మనోజ్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

మల్లాపూర్, జనవరి 25 ( ప్రజాపాలన ) :మల్లాపూర్ మండల కేంద్రం లో సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డిల అధ్వర్యంలో రైతు బంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణను జడ్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి ల చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతుకు ‘ పట్టా’భిషేకం..చేతికి పాసు పుస్తకం, ఉచితంగా నిరంతర విద్యుత్తు.. పంటకు తప్పింది విపత్తు, భూమి పుత్రుల ఐక్యతావేదిక.. రైతు రాజ్యానికి కొత్త భూమిక వంటి రైతుల కోసం చేపట్టిన పథకాలను వివరిస్తూ క్యాలెండర్ చక్కగా ఉందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తోట శ్రీనివాస్, వైస్ ఎంపిపి గౌరు నగేష్, కృతం సురేష్, క్యాతం జీవన్ రెడ్డి, మండల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ లు, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ లు, వ్యవసాయ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్ నిబంధనలు పాటిస్తూ అందరికీ వ్యాక్సినేషన్ చేయాలి:జిల్లా కలెక్టర్ పౌసుమి బసు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 25 ( ప్రజాపాలన ) : కోవిడ్ నిబంధనలు పాటిస్తూ అందరికీ వ్యాక్సినేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. స్థానిక మహావీర్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కరోనా వాక్సినేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహావీర్ ఆసుపత్రిలో సోమవారం 200 మందికి వాక్సినేషన్ చేశామని తెలిపారు. మహావీర్ తో పాటు శ్రీ సాయి డెంటల్ ఆసుపత్రి, వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 568 మంది ప్రైవేట్ హెల్త్ వర్కర్ లకు వ్యాక్సినేషన్ వేశామని వివరించారు. డాక్టర్ దిలీప్ రామ్ పురే, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 11వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటురు ప్రతిజ్ఞలో పాల్గొని అందరు సిబ్బందితో ప్రతిజ్ఞ చేసిన జనంతరం ఓటర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కరోనా దృష్ట్యా వయో వృద్దులు, చిన్న పిల్లలు ఇట్టి కార్యక్రమంలో అనుమతించబడదని సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నీటి సదుపాయం, షామియానాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎం. నారాయణ, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, ఏఎస్పి రషీద్, ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గానికి క్రీడలే ప్రధానం:రాయికల్ ఎస్.ఐ. ఆరోగ్యం



రాయికల్, జనవరి 25(ప్రజాపాలన): రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామంలో గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గూడ నరేష్ స్మారకార్థం ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో గ్రామ యువతకు సోమవారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు రాయికల్ ఎస్.ఐ ఆరోగ్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవడానికి క్రీడలే ప్రధానమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధారుడ్యానికి ఉపకరిస్తాయని, క్రీడలతో పాటు మంచి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి అలవాట్లు కలిగి దేశ, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని, సమాజంలో ఆదర్శవంతమైన వ్యక్తులుగా తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావ్, హెచ్.ఎం. పినగాని రామచంద్రం, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఇద్దం సుధీర్, ఎనగందుల ఆనంద్, మర్రి తిరుపతి, తెనుగు రమేష్, వల్వోజు శ్రీనివాస చారి, యచమనేని శ్రీనివాస్ రావ్, పి.సి. అనీల్, పి.ఈ.టి. చిటేటి ప్రతాప్ రెడ్డి నిర్వహకులు అయిలేని భారత్ రెడ్డి, జక్కుల మల్లేష్, వేములవాడ శేఖర్, నాగెల్లి భరత్, ఇందూరి రాకేష్, గోనె మధు, మ్యాకల రాజేష్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన ఎస్పీ సింధు శర్మ



జగిత్యాల, జనవరి 25 (ప్రజాపాలన) :జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిల్లాగడ్డలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబందించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సింధిశర్మ స్వయంగా పరిశీలించారు. ఈ వేడుకల్లో నిర్వహించే కవాతులో పాల్గొనే సాయుధ పోలీస్ బలగాల రిహార్సల్స్ ను తిలకించారు. పరేడ్ గురించి పలు సలహాలు సూచనలు చేశారు. ఖిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ముందస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రతాప్ ఆర్ఐలు వామన మూర్తి నవీన్ సైదులు టౌన్ ఇన్స్పెక్టర్ జయేష్ రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుధ్య ఆటోలను ప్రారంభించిన లింగాల



మధిర, జనవరి 25, ప్రజాపాలన :మున్సిపాలిటీలో నూతనంగా చెత్త తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన పారిశుధ్య ఆటోలను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అడిషనల్ కలెక్టర్ స్నేహలత మున్సిపల్ చైర్ పర్సన్ చైర్ పర్సన్ మొండితోక లత శీలం విద్యా లత మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు కౌన్సిలర్లు తదితరులు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లు పరిశీలన



మధిర, జనవరి 25, ప్రజాపాలన :పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే చర్యల్లో భాగంగా శిల్పి ఆచార్య రాజ్ కుమార్ ఉదయ్ ఆర్ తో కలిసి ప్రదేశాన్ని పరిశీలించిన జడ్పీ చైర్పర్సన్ లింగాల కమల్ రాజు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కౌన్సిలర్లు ఏఎంసీ చైర్మన్ చిత్తా రు నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ బాధ్యులు

## అయోధ్య రామాలయానికి విరాళం



మధిర, జనవరి 25, ప్రజాపాలన :శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో జియర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ , మధిర కర్లపాటి ఆధినారాయణ, పుల్లఖండం సత్యనారాయణ మూర్తి గార్లు భాగవతోత్తములు మరియు రామభక్తుల నుంచి అయోధ్య రామాలయమునకు రూ . 2,20,582 / – నిధి సేకరించినారు . శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారు మరియు దేవనాధ జియర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో అయోధ్య రామాలయం నిర్మిచుటకు సేకరించిన నిధిని శంషాబాద్ నందు స్వామివారికి అందజేసినారు . దాతలకు స్వామివారు మంగళాశాసనము చేసినారు .

## సొడే పొంగు నాగులు కి జిల్లా నాయకుల నివాళి



పాలేరు నేలకొండపల్లి జనవరి 25 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు. రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి. సొడే పొంగు నాగులు, గారి భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన. జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులు లేని లోటు మనం తిర్చలేమని ఆయన పార్టీకి యెనలేని సేవలు అందించారని కొనియాడారు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావ. కిరణ్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి వీరభద్రం త్రీటౌన్ ప్రధాన కార్యదర్శి పాపారావు జిల్లా కార్యవర్గ సభ్యులు అనగానే రామారావు.

## శ్రీనివాసరావు మృతికి మొండితోక నివాళి



మధిర, జనవరి 25, ప్రజాపాలన : మధిర మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి భర్త శ్రీనివాస రావు అకాల మృతి చెందిన సందర్భంగా వారి గ్రామానికి వెళ్లి వారి మృతదేహానికి నివాళులర్పించిన మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, వార్డ్ కౌన్సిలర్ వై వి అప్పారావు, టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాస రావు.

## అదుపు తప్పి కింద పడ్డ టిప్పర్ లారీ



మధిర, జనవరి 25, ప్రజాపాలన : మండల పరిధిలోని జాలిముడి ప్రాజెక్టు ఎడమకాలువ కు మల్లారం ప్రాంతంలో మట్టి తోలుతున్న టిప్పర్ లారీ అదుపుతప్పి కాలవలో పడిపోయింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. సంఘటన స్థలాన్ని అక్కడే ఉండు పరిశీలించిన సర్పంచి మందడపు ఉపేంద్ర మరియు గ్రామ పెద్దలు.

# ప్రయాణికుల ఇక్కట్లు

మధిర, జనవరి 25, ప్రజాపాలన :ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించని ఆర్టీసీ,మున్సిపాలిటీలి లిఆర్వీ కాంప్లెక్స్,అంబేద్కర్ సెంటర్ లో బస్ షెల్టర్లు లేక ఎండా, వానకి రోడ్ల మీద ప్రయాణికుల పడిగాపులుఆర్వీ కాంప్లెక్స్ వద్ద కూర్చోవడానికి కుర్చీలు లేక గోడమీద కూర్చొని కిందపడి వృద్ధుడు మృతిలిలిప్రయాణికుల సమస్యల పై స్పందించని ప్రజాప్రతినిధులు,అధికారులు–సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికుల డిమాండ్మధిరలో నిత్యం వేలమంది ప్రయాణికులు చుట్టుపక్కల ప్రాంతాలనుండి మధిరకు, మధిర నుండి ఇతర ప్రాంతాలకు బస్సులు,ఆటోలలో రాకపోకలు సాగిస్తుంటారు. మధిరలో వ్యాపారాలన్ని ఈ ప్రయాణికుల మీదే ఆధారపడి ఉంటాయి.ప్రధానంగా ఆర్వీ కాంప్లెక్స్, అంబేత్కర్ సెంటర్,రాయపట్నం సెంటర్ లలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. కానీ ఈ సెంటర్ లలో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. కనీసం తాగటానికి మంచినీళ్లు,కూర్చోవడానికి కుర్చీలు, తలదాచుకోవటానికి షెల్టర్లు లేక ఎండా, వానకి మగ్గిపోతున్నారు. బస్సులు,ఆటోల కోసం ఎదురు చూస్తూ రోడ్లవెంట పడిగాపులు కాస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ ప్రయాణికుల బాగోగులు గాలికొదిలేసింది.ఇదే వరుసలో మున్సిపాలిటీ కూడా.నిత్యం ప్రయాణికుల రాకపోకలతో ఆర్టీసీకి లక్షల్లో ఆదాయం వస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించకపోవటం శోచనీయం.సౌకర్యాలు లేక ముఖ్యంగా మహిళా ప్రయాణికులు,వృద్ధులు,వికలాంగులు నానా అవస్థలు పడుతున్నారు. నిత్యం మాగల్లు నుండి మధిరకు బస్సులో ప్రయాణించే ఓ వృద్ధుడు ఆర్వీ కాంప్లెక్స్ వద్ద కూర్చోవడానికి స్థలం లేక కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ గోడ మీద కూర్చొని ప్రమాదవశాత్తు అండర్ గ్రౌండ్లోకి పడి మృతిచెందాడు.ప్రతినిత్యం ప్రయాణికులు సౌకర్యాల లేమితో అవస్థలు పడుతూనే వున్నారు.మధిరలో నిత్యం కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు జరుగుతున్న ప్రయాణికుల బాగోగులు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.పట్టణంలో బలమైన ప్రజాప్రతినిధిలున్నా సౌకర్యాల కల్పన అంతంత మాత్రమే. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రదినిధులు,స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.





## బైకు తగిలి ముగ్గురు వ్యక్తులకు గాయాలు



మధిర, జనవరి 25, ప్రజాపాలన : మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులో పాడు గ్రామం దాటిన తర్వాత బైకు అరటి కాయలు బండి నెట్టుకుంటూ వెళుతున్న వ్యక్తులకు బైకు తగలడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలయ్యాయి ఇల్లందులో పాడు లో అరటి పండ్లు అమ్ముకొని పసుపులేటి వీరబాబు 30 సంవత్సరాల వయసు ఎస్కే జానీ 50 సంవత్సరాలు బైక్ మీద ఉన్న వ్యక్తి పేరు ఇంకా తెలియదు ఈ ముగ్గురిని 108 అంబులెన్స్లో హాస్పటల్లో చేర్పించడం జరిగింది

## అయోధ్య రామాలయ నిర్మాణానికి భారీ విరాళం



మధిర, జనవరి 25, ప్రజాపాలన :అయోధ్య(ఉత్తర ప్రదేశ్) లో త్వరలో నిర్మాణం కానున్న శ్రీరామ చంద్రుని భవ్య రామాలయ నిర్మాణానికి విరాళాల వితరణ లో భాగంగా స్థానిక జమలాపురం వెంకటేశ్వర దేవస్థానం సన్నిధి లో జరిగిన కార్యక్రమంలో జమలాపురం గ్రామానికి చెందిన ధార్మిక సేవాతత్పరులు ఐన శ్రీ యరమల కోటిరెడ్డి గారు తన వంతు విరాళంగా ఒక లక్ష నూట ఒక్క రూపాయలను(రూ 100101/-), అదేవిధంగా శ్రీ ఉప్పల కృష్ణ మోహన శర్మ గారు రూ.10,000/-లను , మధిర నియోజక వర్గ రామాలయ నిర్మాణ విరాళాల సేకరణ బాధ్యులు లిప్రధాన సంయోజక్ శ్రీ భట్లపెను మర్తి రాజేశ్వర శర్మ మరియు ఎర్రుపాలెం మండలం సంయోజక్ శ్రీ పింగళి శ్రీనివాస రావులి లకు అంద జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాబాధ్యులు శ్రీ రాజేశ్వర శాస్త్రి,పెరుమాళ్ళ విజయ రాజు,శివరాజు శ్రీనివాసరావు, జమలాపురం సంఘ్ బాధ్యులు శ్రీ ఉప్పల ధనుంజయ శర్మ,శ్రీ వేమిరెడి అంకిరెడ్డి మరియు అర్చకులు పాల్గొన్నారు

## జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞలో మడుపల్లి ఉపాధ్యాయులు



మధిర, జనవరి 25, ప్రజాపాలన : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడపల్లి నందు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా లిప్రధానోపాధ్యాయులు కోలా పద్మావతిలి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో లిపాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్యలి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విజయవంతానికి ఎన్నికల్లో ఓటరు యొక్క చైతన్యవంతమైన ఆలోచనలు,ఆచరణ అభివృద్ధికి బాటలు వేస్తాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో ఓటరుదే కీలకపాత్ర అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు, తోట జ్యోతిర్మయి, కర్నాటి కృష్ణ వేణి, బొందుల చైతన్య మరియు సిబ్బంది లూర్దూ, నరసింహా రావు పాల్గొన్నారు

### సబ్ జైల్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం



మధిర, జనవరి 25, ప్రజాపాలన : ఈ రోజు జాతీయ ఓటరు దోత్సవాన్ని పురసకరించుకుని సబ్ జైల్ మధిర లో సిబ్బంది అందరూ ఓటరు ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ శ్రీ యన్ ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఓటు అనేది ఒక బుల్లెట్ లాంటిది అని దాన్ని సక్రమంగా గురి చూసి వాడినప్పుడు ఉత్తమ ఫలితం ఉంటుందన్నారు. అలాగే ప్రతి ఒక్క వ్యక్తి ప్రతి ఎలక్షన్ లో తమ యొక్క అమూల్యమైన ఓటు వేసి ప్రజా స్వామ్య విలువలు కాపాడటంలో తమ వంతు పాత్ర పోషించాలని హితవపలికారు.

## హిందువులను కించపరిచే వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు: బీజేపీ జిల్లా కార్యదర్శి మర్సకట్ల స్వర్ణాకర్



మధిర, జనవరి 25, ప్రజాపాలన : కార్పొరేషన్ ఛైర్మెన్ పిడమర్తి రవి కరీంనగర్ "రాజ్యాంగ రక్షణ సదస్సు"లో ఏవైతే రాముడి పై అనుచిత వ్యాఖ్యలు చేసారో ఆ వ్యాఖ్యలు వెన్నకి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పుకుంటే ఊరుకునేది లేదు.నీకు రాముడు ఎక్కడ పుట్టాడో తెల్వదా?భారత దేశం లో ఉన్న చిన్న పిల్లవాడి నుండి ముసలి వాళ్ల వరకు అడుగు చెప్తారు రాముడు ఎక్కడ పుట్టారో. హిందువులను కించపరిచే మాటలు అంటే హీరో ఐపోతా అనుకుంటు నవేమో, హిందువులను కించపరిచే మాటలు అంటే మళ్ళీ మీ నాయ కుడు నామినేటెడ్ పదవి ఇస్తాడు అనుకుంటునవేమో, ఖబడ్దార్ .ఏ దళితుడిని అలయాలలోకి రాకుండా అడ్డుకునారొ నువ్ చెప్పాలి?జర పురాణం గుర్తుచేసుకోవాలి ,మేము గర్వం గా చెప్పుకుంటాం రామాయణం రాసిన వాల్మీకి మహర్షి కూడా మా దళితుడే అని.అంత ఎందుకు నేను ఒక హిందూ దళితుడినే, నేను అన్ని గోపురాలకి,అన్ని ఆలయాలకు వెళు _న్న మరి నన్ను ఎవరు అడ్డుకోవట్లేదు?మరి నువ్ %౦ఝ% హిందూ కాదా పిడమర్తి రవి?మరి నువ్ క్రిస్టియన్ ఐతే %౦ఝ% హిందూ సర్టిఫికెట్ ఎందుకు తీసుకుంటున్నావ్,వైనారిటీ సర్టిఫికెట్ తీసుకో,నువ్ ఒక దొంగ మతం మారి దళిత కార్డ్ ని యూస్ చేసుకుంటూ మా హిందూ దళితుల రేసేర్వేషన్ పొందుతున్నావ్. ఇంకోసారి హిందులని కించపరిచే విధం గా మాట్లాడిన ,రాముడి మీద అనుచిత వ్యాఖ్యలు చేసి కుల,మత రాజకీయాలు చేస్తే ఖబడ్దార్ పిడమర్తి రవి.

## కట్టా కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల



మధిర, జనవరి 25, ప్రజాపాలన : ఇటీవల మృతి చెందిన కట్ట వెంకట నర్సయ్య గారి కుటుంబాన్ని పరామర్శించి న మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు మరియు ఎంపీ నామ నాగేశ్వరరావు గారు వీరితో పాటు మధిర %ట=౦% నాయకులు మొండితోక సుధాకర్ రావు మరియు చెరుకూరి నాగార్జున పాల్గొన్నారు.

## ప్రమాదవ శాత్తు వ్యక్తి మృతి



మధిర, జనవరి 25, ప్రజాపాలన :మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆర్ వి కాంప్లెక్స్ వద్ద ర్యాంపు పై నుండి గ్రౌండ్ ఫ్లోర్ లోకి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు సన్నాఫ్ నరసయ్య 59 సంవత్సరాలు కిందపడి కింద పడి ఉండగా అక్కడ ఉన్న స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వన్ జీరో ఎయిట్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ పైలెట్ రాజు ప్రమాదం జరిగిన స్థలాన్ని చేరుకొని వెంకటేశ్వరుని పరీక్షించి , వైద్యుని సలహా మేరకు వెంకటేశ్వర్లు మృతిచెందినట్లు తెలిపారు . సంఘటనా స్థలానికి చేరుకున్న వెంకటేశ్వర్లు కుమారులు వెంకటేశ్వరుని మాగల్లు గ్రామానికి తీసుకెళ్లారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



రాయికల్,జనవరి 25 (ప్రజాపాలన):రాయికల్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జాతీయ ఓటరు దినోత్సవం తహసీల్దార్ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యం కాపాడాలని అన్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని కావున ప్రజలు అందరు ఓటుహక్కును వినియోగించుకొని మీకు నచ్చిన నాయకున్నీ ఎంచుకోవచని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ , కమిషనర్ శ్రీనివాస్, చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి మరియు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


## భారతీయ జనతా పార్టీ మధిర పట్టణ ఉపాధ్యక్షులుగా మాదిరాజు సాయిరాం ఎన్నిక



మధిర, జనవరి 25, ప్రజాపాలన : మాదిరాజు సాయిరాం గారికి పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్ గారు నియామక పత్రం అందజేయడం జరిగినది ఈ సందర్భంగా మాదిరాజు సాయిరాం బీజేపీ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఈ పదవికి సహకరించిన జిల్లా కమిటీ వారికి మధిర టౌన్ కమిటీ వారికి ప్రత్యేకంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి గారికి పాపట్ల రమేష్ గారికి రామిశెట్టి నాగేశ్వరావు గారికి జిల్లా నాయకులు పెరుమలపల్లి విజయ రాజు గారికి బిజెపి జిల్లా కార్యదర్శి మరస కట్ల స్వర్ణకార గారికి బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిననాగభూషణం గారికి చిలువేరు సాంబశివరావు గారికి బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు మిక్కినేని కృష్ణ గారికి మధిర టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్య వరపు రామకృష్ణ గారికి మరియు బొడ్డు మాధవ సాయి గారికి కోన నరసింహారావు గారికి కుంచెంకృష్ణారావు గారికి ఇరుకుల్ల నరసింహారావు గారికి జయపాల్ గారికి డి వి ఎంసోమేశ్వర రావు గారికి కొప్పురావూరు రామ యోగేశ్వరరావు గారికి బ్రహ్మం గారి కి భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ జై శ్రీరామ్ జై బిజెపి జై బండి సంజయ్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి.

## సోడాపాక మృతి కి బిజెపి పట్టణ కమిటీ సంతాపం

మధిర, జనవరి 25, ప్రజాపాలన : బీజేపీ మధిర పట్టణ కమిటీ ఆధ్యర్యము లో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ సోడాపాక నాగేశ్వరావు గారి అకాల మృతి కి సంతాపం తెల్పిన బీజేపీ పట్టణ కమిటీ. గతంలో పాలేరు నుండి, %ఎశ్రీఖ% గా పోటీచేసి, బీజేపీ కార్యకర్తగా, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా, వివిధ పార్టీ పదవులతో, పార్టీని జిల్లాలో బలోపేతం చేయటానికి కృషి చేసిన వ్యక్తి, శ్రీ నాగేశ్వరావు గారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేయటం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు, చిలివేరు సాంబశివరావు గారు, రామిశెట్టి నాగేశ్వరావు గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు గారు,కోనా నరసింహారావు గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యావారపు రామకృష్ణ, పట్టణ ఉపద్యేక్షుడు మదిరాజ్ సాయిరామ్, తదితరులు పాల్గున్నారు



